www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 19, అక్టోబర్ 2024 పేజీలు: 04



# అమ్మలా ఓదారుస్తూ.. అండగా ఉంటానని అభయమిస్తూ..

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పరామర్శ..

### కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటానని హామీ..

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, రాయపర్తి శ్రావణ్:** రాయపర్తి మండలం, కృష్ణాపురం గ్రామానికి చెందిన ఎదునూరి బన్ని, మరియు ఎర్ర చింట్టు అనే ఇద్దరు యువకులు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఈరోజు వారి కుంటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడుం టామని మనోధైర్యాన్నిచ్చిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమండ్ల యశశ్విని ఝూన్సీ రేడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులున్నారు.





# రైతే దేశానికి వెన్నెముక



- ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం కొనుగోలు చేయాలి
- దళారుల చేతిలో మోసపోవద్దు
- రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..
- ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

వివరాలు 02లో..

# వనపర్తిలో క్రీడాజ్యోతి ర్యాలీ..

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** పల్లెల్లో ఉన్న క్రీడాకారుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయిలో విజేతలను చేసేందుకు సి.యం. కప్ ఎంతో దోహద పడుతుందని అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. నవంబరులో ప్రారంభం కానున్న సి.యం కప్ క్రీడా జ్యోతినీ వనపర్తి జిల్లాలో సంఘీభావ ర్యాలీగా శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి ర్యాలీ నిర్వహించగా అదనపు కలక్టర్ జ్యోతి ఇన్చార్జి రతన్ కుమార్ బోస్ నుండి కాగడా అందుకొని ర్యాలీలో ముందు నడిచారు. ఈ సందర్భంగా అదనపు కలక్టర్ మాట్లాడుతూ.. నవంబర్ మొదటి వారంలో సి.యం కప్ క్రీడలు, గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించడం మిగతా 2లో..










# రైతే దేశానికి వెన్నెముక

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, శ్రావణ్ రాయపర్తి: నేడు రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకేపీ మరియు పిఏసిఎస్,ల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాడ్ల యశస్విని ఝూన్సీ రెడ్డి వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు,రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని (గ్రేడ్) రకానికి (2320/-) రూపాయలు (గ్రేడ్) రకానికి(2300/-)రూపాయలు ఇస్తామని తెలిపారు. ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణ మాఫీ, నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని, దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు. ప్రతి దానం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాంచందర్ రెడ్డి, డైరెక్టర్ కుంట రమేష్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# అక్షరమే ఆయుధం

- మెడికల్ సీట్ సాధించిన నిరుపేద విద్యార్థిని

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, శ్రావణ్ రాయపర్తి: రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఐత సుధాకర్-కృష్ణవేణిల కుమార్తె అయిత సుష్మ, ఇటీవల కాలంలో కాళోజీ నారాయణరావు యూనివర్సిటీలో మెడికల్ కాలేజ్ సీటు సాధించిన సందర్భంగా, చిన్నారిని ప్రశంసించి, మిఠాయిలు తినిపించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాడ్ల యశస్విని రెడ్డి. చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ కష్టపడి చదివించినందుకు మా కూతుకిరి మెడికల్ కాలేజీలో స్వీట్ రావడం చాలా సంతోషంగా ఉందని మురిసిపోయారు.





# వనపర్తిలో క్రీడాజ్యోతి ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి..)

జరుగుతుందని ఆ గెలుపొందిన క్రీడాకారులతో హైదారాబాద్ లో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో ఉన్న విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయి విజేతలుగా నిలిపేందుకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. విద్యార్థులు తప్పకుండా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. డిఎస్పీ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడా స్ఫూర్తి అలవడుతుందనీ తెలియజేశారు. సి.యం.కప్ క్రీడలను జిల్లాలోని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, ర్యాలీ ఇన్చార్జిలు గోకుల్, రతన్ కుమార్ బోస్, మధు, పిఈటి సురేందర్‌తో పాటు క్రీడాకారులు, విద్యార్థులు భారీ సంఖ్యలో ర్యాలీ లో పాల్గొన్నారు.



# పక్కా ప్రణాళికతో ధాన్యం కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్





వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్: రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పక్కా ప్రణాళికతో సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐడిఒసి సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్‌తో కలిసి పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లకు, వ్యవసాయ శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో 297 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 4లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత సీజన్ లో వరి గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ. 2320, సాధారణ రకం ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర చెల్లించడం జరుగు తుందన్నారు. మరికొద్ది రోజుల్లో రైతులు ధాన్యం తెచ్చే అవకాశం ఉం డడంతో వారికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపా యాలతో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచిం చారు. ధాన్యం బరువు కొలిచే యంత్రాలు, గోనె సంచులు, ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు, రైతులకు తాగునీరు, తేమ కొలిచే యంత్రాలు వంటి అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ అనంతరం ఏ మిల్లుకు ట్రాన్స్ పోర్టు చేయాలనే అంశంపై అధికారులు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం ట్యాబ్ ఎంట్రీ సహా ఇతర ప్రక్రియలు వేగంగా పూర్తి కావాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.



## సన్నాలను గుర్తించడంలో అవగాహన తప్పనిసరి..

సన్న రకం వరి ధాన్యానికి సంబంధించి కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న రకానికి ప్రభుత్వం రూ. 500బోనస్ ఇస్తుందని, రైతులకు నష్టం కలగకుండా వాటిని సరిగా గుర్తించాలని చెప్పారు. ఆ తర్వాత సన్నాల గన్నీ బాగులను ప్రత్యేకంగా లోడ్ చేయాలని చెప్పారు. ప్రతి సంచి పై నెంబర్ తప్పనిసరిగా వేయాలన్నారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్, డిసీఓ ప్రసాద రావు, డిసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా సభ్యులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి

బినేడు రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు మంజూరైన 13,01,508 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు,రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు, నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయంత హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చలిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మచ్చ నీలయ్య, ముద్రబోయిన వెంకన్న, ఉల్లెంగుల నర్సయ్య, బాబు, నరసింహ రెడ్డి, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ నాయక్, మరియు ముఖ్య నాయకులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నాగసన్ పల్లి ఉన్నత పాఠశాలలో కంటి వైద్య శిబిరం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) అక్టోబర్ : 18

మెదక్ జిల్లా పాపన్నపేట పరిధి లోని నాగసన్ పల్లి ఉన్నత పాఠశాలలోప్రభుత్వ ఆదేశాను సారం కంటి వైద్య నిపుణులు శ్రీ రమేష్ సుమారు 120 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపం కలిగిన 8 మంది విద్యార్థులను గుర్తించారు.వీరికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్,ఉపాధ్యాయులు నజీరొద్దీన్,అశోక్ కుమార్,నర్సింలు,సిద్దేశ్వర్,రేఖ లు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పెండింగ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ అక్టోబర్ 18:





ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జిహెచ్ఎంసి అధికారు లను ఆదేశించారు. శుక్రవారం నాడు జిహెచ్ఎంసి అధికారులు ఈ.ఈ గోవర్ధన్ గౌడ్, ఏ.ఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, కాంట్రాక్టర్ రంగయ్య లతో కలిసి పెండింగ్ పనులను, ముద్దం నరసింహ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవ కుండా, హస్మంత్ పేట్ స్మశాన వాటిక, బోయిన్ చెరు వు పనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## హస్తకళావృత్తును ప్రోత్సహించడమే అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా లక్ష్యం



**సికింద్రాబాద్ జింఖానా మైదానంలో నెల రోజులు జరిగే ఎగ్జిబిషన్ ప్రారంభం. అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు కోట దేవకీ దేవి.**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 18:

హస్తకళావృత్తుల వారికి ప్రోత్సాహాన్ని అందిస్తూ వారి ఉత్పత్తులను దేశవ్యాప్తంగా విక్రయించేందుకు పలు చోట్ల ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు, అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు కోట దేవకీ దేవి, సినీ హీరో అజాద్ తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ జింఖానా మైదానంలో నూతనంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి అందులో హస్తకళలను భాగస్వామ్యం చేసినట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన హస్తకళ కళాకారులను, వివిధ రకాల ఉత్పత్తులను సందర్శించడానికి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వస్తారని తెలిపారు. కేవలం హస్తకెళలే కాకుండా వినోదపరితమైన కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేసి చిన్న పెద్ద తేడా లేకుండా వినోదాన్ని అందించే వివిధ క్రీడలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 171 ప్రాంతాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రదర్శనలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దేశ వ్యాప్తంగా డ్వాక్రా మెక్మా సంఘాలకు ప్రదర్శన మూలంగా ప్రోత్సాహం లభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజాద్ ఫౌండేషన్ చైర్మన్ సినీ హీరో అజాద్, నిర్వాహకులు రబ్బం బుజ్జి, ఉమా మహేశ్వర్ రావు, అడ్వైజర్ సాయి చౌదవి, మేనేజర్ సూరి బాబు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలి

**ఎస్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి**

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 18

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని ఎస్టియు మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి డిమాండ్ చేశారు, శుక్రవారం తొరూరు పట్టణంలోని హైస్కూల్లో టీచర్స్ ఎమ్మెల్సీ లో భాగంగా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు, అదేవిధంగా పిఆర్సి గడవు ముగిసినప్పటికీ ఇప్పటివరకు కొత్త పిఆర్సి విధివిధానాలు ప్రకటించకపోవడం శోచనీయమన్నారు, ఈనెల 23న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కేబినెట్ సమావేశంలో వెంటనే నాలుగు డీఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా పిఆర్సిని వెంటనే అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులను ఆదుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఎస్ టి యు నాయకులు తాండాల చంద్రప్రకాష్, చంద్రమౌళి, ప్రభాకర్ రావు, పోలోజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

# గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

## -అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించబోయే గ్రూప్ 3 పరీక్షలకు వనపర్తి జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం హైదారాబాద్ నుండి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ యం. మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. నవంబర్ 17 న ఉదయం, మధ్యాహ్నాం అదేవిధంగా నవంబర్ 18న ఉదయం మాత్రమే జరిగే పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎట్టిపరిస్థితుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని కలెక్టర్లను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్



బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 8664 మంది అభ్యర్థులకు గాను పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 31 పరీక్ష కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా టి.ఎస్.పి.ఎస్.సి. రీజినల్ కో ఆర్డినేటర్ రామ్ నరేష్ యాదవ్, సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# భరోసా ద్వారా మహిళల భద్రతకు భరోసా కల్పిస్తాం

## -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

భరోసా ద్వారా మహిళల భద్రతకు పటిష్ట భద్రత కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో అత్యాచార బాధితులకు, వైద్యం, న్యాయం, సైకలాజికల్ సపోర్ట్ వంటి సేవలను ఒకే గొడుగు కిందికి చేర్చి భరోసా కేంద్రం ద్వారా ఆర్థికంగా కూడా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫోక్సో, అత్యాచార కేసుల్లో ఉన్న ఎంతోమంది బాధితులకు అన్ని రకాలుగా భరోసా కేంద్రం అండగా నిలిచి ఐదు నుంచి పదివేల దాకా ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని అన్నారు. ఒక గ్రామానికి చెందిన బాధితురాలికి హార్దిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కాలేజీ హాస్టల్ ఫీజు కట్టడానికి 5000 రూపాయలు తాను సొంతంగా అందజేసినట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో లాండర్‌ని కాపాడడంలో సీఎం పూర్తిగా విఫలం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) అక్టోబర్ :18



సీఎం రేవంత్ రెడ్డి హెూమ్ శాఖను తన దగ్గరే పెట్టుకొని రాష్ట్రంలో లాండర్ని కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యాడు, కెసిఆర్ గారి పదేండ్ల ప్రభుత్వంలో ఎక్కడైనా దేవాలయాల పైన దాడులు జరిగినయ ఎవరో కొందరు మూర్ఖులు చేసిన పనికి ఎంతో స్నేహంగా ఉండే వల్ల మధ్య ఘర్షణ ఏర్పడ్తది అనుకోవడం మూర%్‌త్వం, సదాశివపేట ప్రభు మందిర్ రోడ్లో హనుమాన్ దేవాలయంలో వినాయక విగ్రహాన్ని ధ్వంసం చేసిన వాళ్ళు ఎవరైనా విడిచి పెట్టేది లేదు, ఎవరు ఇలాంటి పని చేశారో వారిని ప్రభుత్వ సిబ్బంది తొందరగా గుర్తించాలి. బిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ (జీ నరేష్ గౌడ్)

# దేవస్థానం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 18

అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలోని ఆవులోనిబాయ్ తండా తండాల్లో లంబాడ గిరిజనులు నూతనంగా నిర్మించిన తుల్జా భవాని మేరమ్మ దేవస్థానం ప్రారంభోత్సవంలో పాల్గొన్న అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ మన రాష్ట్రంలోనే అత్యధికంగా దైవభక్తి కలిగిన వారు అంటేనే బంజారా గిరిజనులు అని ఏ పండుగ అయినా వారు సంతోషంగా అధిక మొత్తంలో ఖర్చులకు వెనుకబడకుండా వెనక ముందుం టారని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా నూతనంగా ప్రారంభమైన దేవస్థానంలో తుల్జా భవాని మేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారుఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తండవాసులందరూ ఘనంగా సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ యువకులు మహిళలు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ దేవాలయం నిర్మాణానికి భూమి పూజ

## అమ్మవారి అనుగ్రహంతో ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని.

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్.

ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ అక్టోబర్ 18:



బాలనగర్ డివిజన్ ఇంద్ర నగర్ లో నల్ల పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణానికి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్ శంకుస్థాపన చేశారు. శుక్రవారం నాడు డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. నీకు కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... అమ్మవారి దయతో ఆలయ నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, లక్ష్మయ్య, ప్రకాష్ ముదిరాజ్, శివ చౌదరి, రమణ, కనకయ్య, జ్యోతి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లోనే ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నం..

పాలకుర్తి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు అక్టోబర్ 18

పోలీస్ స్టేషన్ లో సిబ్బంది అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడే సంఘటన జరిగింది. భార్యాభర్తల పంచాయతీలో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఓ వ్యక్తి అక్కడే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. అతన్ని అడ్డుకుబోయిన పోలీసులకు ఆ నిప్ప%శీ%టుకుని తీవ్ర గాయాలపాలయ్యారు. దీంతో స్పందించిన తోటి సిబ్బంది హుటాహుటీన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. పాలకుర్తి మండలం కొండాపురం గ్రామ శివారు మేకలతండాకు చెందిన లాకవత్ శీను అతని భార్య రాధిక మధ్య గత కొంతకాలంగా



కుటుంబ కలహాలు చెలరేగుతున్నాయి.. భర్త వేధింపులు భరించలేక మనోవేధన గురైన రాధిక పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో శ్రీనును పోలీసులు పాలకుర్తి పోలీస్ స్టేషన్ పిలిపించారు. భార్యాభర్తలిద్దరికీ కౌన్సిలింగ్



నిర్వహిస్తున్నారు. ఈ క్రములో ఒక్కసారిగా ఊగిపోయిన శ్రీనివాస్ తన వాహనంలోని పెట్రోలు తీసి తన ఒంటిపై పోసుకున్నాడు. అంతటితో ఆగకుండా వెంటనే నిప్పంటించుకున్నాడు.



## ముఖ్యమంత్రి సహాయక నిధి, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ అక్టోబర్18:**

అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అచ్చంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయక నిధి, అదేవిధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అందులో భాగంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మొత్తము 241 చెక్కులను అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయక నిధి 100 చెక్కులను పంపిణీ చేయడం జరిగినది. అందులో భాగంగా అచ్చంపేట మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 32 అమ్రాబాద్ మండలానికి చెందిన చెక్కులు 28 పదర మండలానికి చెందిన చెక్కులు 28 బల్మూర్ మండలానికి చెందిన చెక్కులు 26 ఉప్పునుంతల మండలానికి చెందిన చెక్కులు 46 లింగాల మండలానికి చెందిన చెక్కులు 81 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పంపిణి చేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి కోసం రాష్ట్ర ప్రభుత్వం తగినంత బడ్జెట్ ని కేటాయించిదని లబ్ధిదారు వీలైనంత త్వరలోనే మిగిలిన వారికి అందజేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగినది. ఈ చెక్కులు పంపిణీ జరిగిన సమయంలో వచ్చిన లబ్ధిదారులందరికీ భోజనం ఏర్పాట్లు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు మరియు వారి సిబ్బందితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.





# మన్ననూరు ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ అక్టోబర్ 18:**

నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం లోని మన్ననూర్ గ్రామంలో ఉన్నటువంటి ఐటిఐ కళాశాలలో నూతనంగా ఆరు కోర్సులను ప్రవేశ పెట్టడం ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం అచ్చంపేట నియోజకవర్గం లోని యువకులు అందరూ కూడా ఈ యొక్క అడ్వాన్స్ ట్రైనింగ్ కోరుచును చేరి ఉపాధి శిక్షణ పొందాలని విద్యార్థులను కోరిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలంగాణ ప్రభుత్వం ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ విభాగంలో అనేక రకాలైన ఉపాధి కల్పించే కోర్సులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందని దాంట్లో భాగంగా యాంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా శిక్షణ పొందిన యువకులకు వివిధ సంస్థల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది కాబట్టి యువతి యువకులు ఈ యొక్క అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ శిక్షణ పొందాలని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా మన్నానురు గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో ఏ నూతనంగా ప్రవేశపెడుతున్న ఆరు కోర్సుల సంబంధించిన తరగతులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయి కాబట్టి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు వారి సిబ్బంది కూడా ఉన్నారు.




# మాదిగల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## మందకృష్ణ మాదిగ మీకు దండం పెడుతున్న 60 రోజులు ఉద్యమం ఆపు: డాక్టర్ పిడమర్తి రవి



**ఫోకస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 18:**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకున్నంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు మంత్రివర్గ ఉప సంఘం వేసి క్షేత్రస్థాయిలో మాదిగ జనాభా అనుగుణంగా వర్గీకరణ చేయడం కోసం ముఖ్యమంత్రి 60 రోజుల గడువు పెట్టి ఏకసభ్య కమిషన్ వేయడం హర్షించదగ్గ విషయమని అందుకు అనుగుణంగా రాష్ట్రంలో ఉన్న మాదిగ సంఘాలు 60 రోజులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉండాలని, మందకృష్ణ మాదిగ గారు 60 రోజులు ఉద్యమం ఆపాలని, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాదిగల పక్షపాతి అని మాదిగల సంపూర్ణ మద్దతు ముఖ్యమంత్రి గారికి ఉంటుందని అందుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ సంఘాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మద్దతుగా ఉండాలని 60 రోజుల్లో వర్గీకరణ పూర్తి అవుతుంది కావున ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని మందకృష్ణ మాదిగ గారికి విజ్ఞప్తి చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో వర్గీకరణ పై ఒక అడుగు ముందుకు వేయలేదని వర్గీకరణ గురించి ప్రస్తావించలేదని కృష్ణ మాదిగ వర్గీకరణ గురించి మాట్లాడకుండా విసీ గురించి మాట్లాడింద్రు, మంత్రివర్గ ఉపసంఘాన్ని కలవలేదు ఇంతవరకు, ఏక సభ్య కమిషన్ జస్టిస్ షమీం అత్తర్ గారిని మందకృష్ణ మాదిగ కలవకపోవడం వర్గీకరణ అంటే కృష్ణ మాదిగ కు ఇష్టం లేద అని అన్నారు. త్వరలో మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ ఫలాలు అందుతాయని అది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని అన్నారు. అక్టోబర్ 22 నుంచి మాదిగ అసెంబ్లీ సమ్మేళనాలు ఉంటాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే 60 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈ మాదిగ అసెంబ్లీ నియోజకవర్గం సమ్మేళనాలు ఉంటాయని తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని ప్రధాన డిమాండ్తో ఈ సమ్మేళనాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జలకాంతం, మాదిగల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోర రాజయ్య, మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కల గడ్డ చంద్రశేఖర్, బోరెల్లి సురేష్, చిరుమర్తి రాజు, నక్క మహేష్, జోగు గణేష్, శ్రవణ్ కుమార్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.